# BLOOD DONATION CAMP
# 2023-24
# Organized by
# NSS UNIT

# A REPORT

by


## Dr. Dhananjaya Reddy

### NSS Program Officer
### NSS UNIT
### Government Degree College
### Karvetinagaram, A.P

# 07-12-2023:: Blood Donation Camp

**NSS Unit, Red Ribbon Club, Youth Red Cross Society jointly organized Blood Donation Camp in collaboration with SVIMS Blood Bank, Tirupati on 7$^{th}$ December 2023. On this occasion, College Principal Dr S Vijayulu Reddy said that blood donation is equal to life donation. Dr. Suresh, in-charge of SVIMSS Blood Bank explains the benefits and misconceptions of blood donation. Program Officer Dr. Dhananjaya Reddy informed that donating blood is everyone's social responsibility. 42 blood donors, Faculty Dr. Balasubramaniam Achari, Subbarao, Dr. Babu, S. Karthik, Sivaramakrishna, Lavanya, Viswanadha Reddy, Prasad, Senior Office Assistant Babu Ravi, Aruna and others participated in this blood donation camp.**




RIBBON CLUB
DONATION CAM
DEGREE COLLEGE
BLOOD DONATION CAMP
NATIONAL SERVICE SCHEME
BLOOD DONATION CAMP
Organized by
GOVERNMENT DEGREE COLLEGE
KARVETINAGARAM
CHITTOOR DIST, AP
NSS UNIT


RED RIBBON CLUB
BLOOD DONATION CAM
BLOOD DONATION CAMP
NATIONAL SERVICE SCHEME
BLOOD DONATION CAMP
KARVETINAGARAM
CHITTOOR DIST, AP
NSS UNIT

ఆంధ్రప్రభ
Estd 1938
www.prabhanews.com
Journalism first!

# డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

**కార్వేటినగరం, డిసెంబర్ 7 (ప్రభ న్యూస్)** కార్వేటి నగరం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ వారు సంయుక్తంగా స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన రక్తదాన శిబిరము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానం తో సమానము అని తెలియ చేయగా , రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు అపోహలు గురించి స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ వివరించారు. రక్తదానం అందరి సామాజిక బాధ్యత అని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 42 మంది రక్త దాతలు, అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, సుబ్బారావు, డాక్టర్ బాబు, ఎస్ కార్తీక్, శివరామకృష్ణ లావణ్య, విశ్వనాథ రెడ్డి, ప్రసాద్, ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ బాబు రవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# రక్తదానం అందరి బాధ్యత

**ప్రజాశక్తి- కార్వేటినగరం:** రక్తదానం అనేది మనందరి బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజియులురెడ్డి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రెడ్డిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా స్విమ్స్ బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని తెలియజేశారు. రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు, అలాగే అపోహాలను స్విమ్స్ బ్లడ్ బ్యాంకు ఇన్చార్జి డాక్టర్ సురేష్ క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఏడాది రక్తం ఇవ్వడం వల్ల ఆ వ్యక్తి ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని గుర్తుచేశారు. రక్తదానానికి 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి కళాశాల అధ్యాపకులు సర్టిఫికేట్లను అందించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయరెడ్డి, ఆధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, సుబ్బారావు, డాక్టర్ బాబు, ఎస్.కార్తీక్, శివరామకష్ణ, విశ్వనాధరెడ్డి, లావణ్య, ప్రసాద్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

Date: 2023-12-08, Edition:Chittoor, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

# రక్తదానంతో ప్రాణదాతలు కండి



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

కార్వేటినగరం, డిసెంబర్ 7: రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడి ప్రాణదాతలు కావచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి తెలిపారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అనుకోని ప్రమాదాల బారిన పడే వారికి రక్తం చాలా అవసరమని, అలాంటి వారికి రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని గుర్తుచేశారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనంజయ రెడ్డి చేతుల మీదుగా రక్తదానం చేసిన 42 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి డాక్టర్ సురేష్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

# రక్తదానం సమాజ బాధ్యత



ప్రసంసా పత్రాలను అందిస్తున్న ప్రిన్సిపాల్

కార్వేటినగరం: రక్తదానం సమాజ బాధ్యతని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజియులురెడ్డి అన్నారు. గురువారం కళాశాలలో రెడ్‌రిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా స్విమ్స్ బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని తెలిపారు. స్విమ్స్ బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జి డాక్టర్ సురేష్ మాట్లాడుతూ రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు, అపోహలను వివరించారు. 42 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. వారికి సర్టిఫికెట్లను అందించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

08/12/2023 | Chittoor(Nagari) | Page : 9
Source : https://epaper.sakshi.com/

విశాలాంధ్ర

# రక్తదానం సమాజ బాధ్యత




**విశాలాంధ్ర - కార్వేటినగరం:** రక్తదానం అనేది మనందరి సమాజ బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజియులురెడ్డి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రెడ్డిబ్బాన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా స్విమ్స్ బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని తెలియజేశారు. రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు, అలాగే అపోహాలను స్విమ్స్ బ్లడ్ బ్యాంకు ఇన్చార్జి డాక్టర్ సురేష్ క్షుణ్ణంగా వివరించారు. రక్త ప్రతి ఏడాది ఇవ్వడం వల్ల ఆ వ్యక్తి ఎపుడు ఆరోగ్యంగా ఉంటారని గుర్తు చేశారు. రక్తదానానికి 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి కళాశాల అధ్యాపకులు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యంఆచారి. సుబ్బారావు, డాక్టర్ బాబు, ఎస్. కార్తీక్, శివరామకృష్ణ, విశ్వనాధరెడ్డి, లావణ్య, ప్రసాద్, బోధనేతర సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

Date: 08/12/2023, Edition: 105(Chittoor), Page: 5
Source : https://epaper.visalaandhra.com/

# రక్తదానం మనందరి సమాజ బాధ్యత




**కార్వేటినగరం - ఆంధ్రనాడు డిసెంబర్ 7:** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారము ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన రక్తదాన శిబిరము ఏర్పాటు చేయడము జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానం తో సమానము అని తెలియజేశారు. రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు, అపోహలు గురించి స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ వివరించారు. రక్తదానం అందరి సామాజిక బాధ్యత అని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 42 మంది రక్త దాతలు, అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, సుబ్బారావు, డాక్టర్ బాబు, ఎస్ కార్తీక్, శివరామకృష్ణ, లావణ్య, విశ్వనాధ రెడ్డి, ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బాబు రవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.